# రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు







గండీడ్ జనవరి 12 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ఈ కార్యక్రమాన్ని పాలమూరు జిల్లా ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యకారిణి సభ్యులు స్వయం ప్రకాష్ గారు మాట్లాడుతూస్వామి వివేకానంద సాధనా జీవితం మరియు సాధించిన ఆధ్యాత్మిక స్థితులు స్వామి వివేకానంద జీవితం మానవాళికి వెలుగుదీపం వంటిది. జ్ఞానం, కరుణ, కార్యాచరణలను సమన్వయంగా జీవించి చూపిన మహానుభావుడు ఆయన. యువతను మేల్కొలిపి, సమాజాన్ని బలపరిచే మార్గాన్ని మానవాళికి అందించాడు. జాతీయ యువజన దినోత్సవానికి మూలప్రేరణగా నిలిచిన ఆయన జీవితం, భారతదేశ గర్వకారణం. ఆయన జీవితాన్ని ఆధ్యాత్మిక కోణంలో అర్థం చేసుకోవడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి.స్వామి వివేకానంద జీవితం ఒక సాధారణ సన్యాసి జీవితం కాదు; అది తీవ్రమైన ఆత్మాన్వేషణ, తపస్సు, అంతర్గత పోరాటం, చివరికి ఆత్మసాక్షాత్కారం వైపు సాగిన మహాసాధనా ప్రయాణం. చిన్ననాటి నుంచే “దేవుడిని ఎవరైనా చూశారా?, నేనూ దర్శించగలనా?” అనే ప్రశ్నతో ఆయన మనస్సు తపించేది. అంధ విశ్వాసాలను అంగీకరించని ఆయన, అనుభవసిద్ధమైన సత్యమే నిజమని నమ్మాడు. ఈ ప్రశ్నే ఆయనను గాఢమైన సాధనా మార్గంలో నడిపించింది.యువకుడిగా ఉన్న నరేంద్రునికి (వివేకానందుని పూర్వనామం) భక్తి, తర్కం రెండూ సమానంగా ఉండేవి. ఉపనిషత్తులు, భగవద్గీత, వేదాంత దర్శనాలు చదువుతూ, తర్కబద్ధంగా ఆలోచిస్తూ, “ఆత్మ అంటే ఏమిటి?” అనే ప్రశ్నను తనలోనే తవ్వుకుంటూ ఉండేవాడు. కేవలం గ్రంథజ్ఞానం ఆయనను తృప్తిపరచలేదు. ప్రత్యక్ష అనుభూతి కావాలన్న తపనే ఆయన సాధనకు మూలబలం.సమర్థ సద్గురు శ్రీ రామకృష్ణ పరమహంస సన్నిధిలోకి వచ్చిన తరువాత ఆయన సాధన మరింత లోతుగా మారింది. భక్తి, జ్ఞానం, వైరాగ్యం అన్నీ ఒకే ప్రవాహంగా ఆయన జీవితంలో కలిసిపోయాయి. ధ్యానం, మౌనం, అంతర్ముఖత ద్వారా ఆయన అహంకారాన్ని కరిగిస్తూ, “నేను” అనే భావాన్ని విడిచిపెట్టే స్థితికి చేరాడు. ఈ దశలో ఆయన అనుభవించిన ఆధ్యాత్మిక సంఘర్షణలు తీవ్రంగా ఉండేవి సందేహం, విరక్తి, భగవంతునిపై ప్రేమ, విరహం అన్నీ కలిసిన ఒక అంతర్గత తుఫాను లాంటిది.క్రమంగా ఆయన సాధన నిరాకార బ్రహ్మానుభూతి వైపు నడిచింది. రూపం లేని సత్యాన్ని ధ్యానంలో అనుభవిస్తూ, “ఆత్మే బ్రహ్మ” అనే మహావాక్యాన్ని జీవితం ద్వారా సాక్షాత్కరించాడు. ఈ స్థితిలో ద్వైతభావం లయమై, “నేను నీవు” అనే భేదం కరిగిపోయింది. సమాధి స్థితుల్లో ఆయన కాలం, దేశం, శరీర స్పృహలను మరిచిపోయేవాడు. ఈ అనుభూతులే ఆయనను పరిపక్వ వేదాంతిగా తీర్చిదిద్దాయి.అయితే స్వామి వివేకానంద ప్రత్యేకత ఏమిటంటే సమాధి స్థితిలోనే ఉండిపోవడం కాదు, అక్కడి నుంచి మానవసేవ వైపు తిరిగి రావడం. ఆయన సాధించిన ఆధ్యాత్మిక స్థితులు లోకవిముఖతకు కాకుండా, లోకహితానికి మార్గదర్శకంగా మారాయి. “జీవసేవే శివసేవ” అనే భావన ఆయన సాధన ఫలితమే. ఆకలితో ఉన్నవాడిలో, బాధపడుతున్నవాడిలో, అజ్ఞానంలో ఉన్నవాడిలో ఆయన అదే బ్రహ్మాన్ని దర్శించాడు.అద్వైత జ్ఞానంలో స్థితుడై ఉన్నప్పటికీ, ఆయన హృదయం కరుణతో నిండిపోయింది. ఆత్మసాక్షాత్కారం తర్వాత కూడా ఆయన తపస్సు ఆగలేదు అది సేవారూపంలో, బోధనరూపంలో, యువతను మేల్కొలిపే వాణిగా కొనసాగింది. తన సాధన ద్వారా పొందిన ఆధ్యాత్మిక శక్తిని వ్యక్తిగత ముక్తికే పరిమితం చేయకుండా, ప్రపంచ హితానికి అర్పించిన మహాత్ముడు స్వామి వివేకానంద.ఈ విధంగా స్వామి వివేకానంద సాధనా జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది ఆధ్యాత్మికత అంటే లోకాన్ని వదిలిపెట్టడం కాదు, లోకాన్ని ఆత్మసాక్షాత్కారంతో ఆలింగనం చేసుకోవడం. ఆయన సాధించిన ఆధ్యాత్మిక స్థితులు నేటికీ అనేక సాధకులకు ప్రేరణగా నిలుస్తున్నాయి.ఈ కార్యక్రమంలో. రెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి ముసలి గారి పారిజాత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గాజుల మల్లప్ప, పల్లె మైపాల్ రెడ్డి, బోయిని కృష్ణయ్య, గాజుల అంజిలయ్య, బీస కృష్ణారెడ్డి, దోమ గోవర్ధన్ రెడ్డి, పిట్ల నారాయణ, జోగు చెన్నప్ప, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 12)సూర్యాపేట: భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియడారు.సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ“లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి“ అన్న వివేకానందుని పిలుపు నేటి తరం యువతకు దిక్సూచి అని కొనియాడారు. విదేశాల్లో సైతం భారత దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన ఆయన ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.తక్కువ వయస్సు లోనే ఎక్కువ విజయాలు సాధించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్వామి వివేకానంద ఆలోచనలకు అనుగుణంగా వారు చూపిన మార్గాలలో నడుస్తూ యువత చదువు, క్రీడలు, ఐ టి, సైన్స్, టెక్నాలజీ, ఏ ఐ లాంటి ఆసక్తి ఉన్న రంగాలలో వినూత్నంగా ఆలోచించి దృఢ సంకల్పం తో ముందుకు వెళ్తు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.నీది, నాది అని కాకుండా సమాజం గురించి అలోచించి సమస్యలను పరిష్కరించే ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద స్ఫూర్తి గా తీసుకున్న వారందరు యువతే అని అన్నారు.భారత దేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కల్గిన దేశం అని, ఆర్థిక వ్యవస్థ లో 4వ స్థానంకు చేరుకుందని నైపుణ్యాలను పెంపొదించుకుంటూ సామర్థ్యలను పెంచుకొని, మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తే సమాజంలో గుర్తింపు దక్కటంతో పాటు మన ఊరు, మండలం, జిల్లా, రాష్ట్రము, దేశం లను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు.జిల్లా ఎస్పి కె, నరసింహ మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మ దినోత్సవంను జాతీయ యువజన దినోత్సవ గా జరపటం సంతోషమని, అతి చిన్న వయసులోనే భారతదేశ ఔనత్యాన్ని విదేశాలకు తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి అని, భారతదేశంలో 60 శాతం నికి పైగా యువతే ఉన్నారని,యువత భారతదేశానికి గొప్ప వనరులు అని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే భారతదేశం ప్రపంచ దేశాల్లో మొదటి స్థానానికి చేరుకుంటుందని అన్నారు.యువత మత్తు కోసం మాదకద్రవ్యాల వైపు ,ఈజీ మనీ కోసం సైబర్ క్రైమ్ వైపు వెళ్లకుండా యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, నేర రహిత సూర్యాపేట గా తీర్చిదిద్దేందుకు యువత అందరూ కలిసి రావాలని కోరారు.అనంతరం స్వామి వివేకానంద దినోత్సవం సందర్బంగా కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన,వ్యక్తిత్వం, క్విజ్ పోటీలలో ప్రతిభ చూపెట్టిన వారికి కలెక్టర్, ఎస్పి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య,మాజీ మన్సిపల్ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వివేకానంద ఉత్సవ కమిటీ చైర్మన్ అంగిరేకుల నాగార్జున, కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్, చకిలం రాజేశ్వరరావు, తోట శ్యామ్ ప్రసాద్, అప్పం శ్రీనివాసరావు, చలమల్ల నరసింహ, కరుణాకర్ రెడ్డి, పులి అచ్యుతరామ శర్మ, తలమల్ల హస్సేన్, చీకూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణామ్ వయోవృద్ధులు డే కేర్ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 12)సూర్యాపేట: వయోవృద్ధులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డేకేర్( వృద్ధుల ఆనంద నిలయం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో దివ్యాంగులు వయవృద్ధులు ట్రాంజెండర్స్ సాధికారత శాఖ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు నాలుగు గోడల మధ్యలో ఉండకుండా నలుగురితో కలిసి కాసేపు కాలక్షేపం చేయడం కోసం డెకేర్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లో ఆట వస్తువులను న్యూస్ పేపర్లను, స్ఫూర్తి దయకమైన స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు సహకారం అందించడం స్వాగతిస్తున్నామన్నారు.ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ జిల్లా సంక్షేమ శాఖ మరియు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, హమీద్ ఖాన్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఇరుగు కోటేశ్వరి, పెద్దిరెడ్డి గణేష్ రెడ్ క్రాస్ జిల్లా ట్రెజరర్, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ తోట శ్యామ్, గుండా రమేష్,రమాదేవి, బైరు వెంకన్న, డాక్టర్ దుర్గాబాయి, శశిధర్, మీలా మహదేవ్, పొనుగోటి నిర్మల, యూత్ రెడ్ క్రాస్ ఈశ్వర్ చంద్ర, పి భాస్కర్, సౌమ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక ఉద్యమ స్ఫూర్తి, సామాన్యుడి స్వరం,బహుజన బంధుక్ అలిశెట్టి ప్రభాకర్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.జయంతి & వర్ధంతి సందర్భంగా తేదీ 12-01-2026 సోమవారంలిరోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద లిఉదయం 10.30 గంటలకులి వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ శ్రీ కంటే గొప్ప కవితలు సామాన్యుల భాషలో అద్భుతమైన భావంతో, సామాన్యుడి స్వరం వినిపించి ప్రజలను చైతన్యం చేసినటువంటి బహుజన బంధు అలిశెట్టి ప్రభాకర్ కు రావలసిన గుర్తింపు రాలేదని ప్రభాకర్ పై కుట్రలు చేసి ఆ కాలంలోని దొరలు పెత్తందారులు కలిసి ఆయన చరిత్రను తొక్కి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్,బీసీ సంఘము కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, శ్రీ కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ చింతల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, కామారెడ్డి టౌన్ కార్యదర్శి దినేష్, జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ బాబు, కామారెడ్డి 35 వార్డు ఇన్చార్జ్ అనిల్, బీసీ నాయకులు సంఘ గౌడ్, పెంటయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# వివేకానందునికి ఘన నివాళులు...

ప్రజా గొంతుక న్యూస్..(తాండూర్)..మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో బిజెపి నాయకులు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద పుట్టిన రోజును దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తినింపడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని వారన్నారు. స్వామి వివేకానంద ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వికసిత భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కోశాధికారి రాచర్ల సురేష్, సత్యమేవ జయతే ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ ఆశం అశోక్, నాయకులు కంబాల నర్సయ్య ,బానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమం





అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కొంతన్ పల్లి గ్రామ సర్పంచ్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 12:మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి అయ్యప్ప స్వాములు శబరిమలైకు బయలుదేరాడం జరుగుతుంది కావున స్వామిలకు మరియు గ్రామ ప్రజలు అందరికీ గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్ రామ్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క శుభ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వారి కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని వేణుగోపాల్ రెడ్డి,గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు, మరియు కాలకంటి వెంకటేష్,ఆకుల భాగ్యయ్య,చింతల లక్ష్మారెడ్డి, భూమలింగం, ఉప్పరి వెంకటేష్,గంపల్లి శ్రీనివాస్,కుల్ల వెంకటేష్, కాలకంటి నాగరాజు,గున్నాల రాములు,అంకర్ల వీరయ్య, బొల్లారం శ్రీనివాస్,మంగలి నర్సింలు,వడ్ల శ్రీనివాస్, ఆర్మూర్ యాదగిరి,పట్నం యాదగిరి,శేఖర్,రావెల్లి సత్యనారాయణ,చెలి లక్ష్మణ్,చెలి నవీన్ కుమార్, చెలి వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం13 జనవరి2026



## భావితరాలకు స్ఫూర్తి దాత స్వామి వివేకానంద ..నెమలి అనిల్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్/ హైదరాబాద్ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో యువజన దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన మహోన్నత వ్యక్తి,యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి,మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు అదేవిధంగా మల్లాపూర్ లోని యువతకు, ప్రజలకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, హెచ్.మహేష్ నాయక్,నిక్కీ గౌడ్,టిల్లు ముదిరాజ్,మల్లియాదవ్,దాసరి సాయి,కాలనీ వాసులు రవీంద్ర,అంజి ,యోగి ,ఆరిఫ్ ,వినోద్గౌడ్,మంజుల,శారదా,భారతి,తాజ్,రాజేష్,హరి,మల్లేష్,శివ,భాను,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో లింగం పేట మండలం మోతే గ్రామంలో సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




## ప్రజావాణి లో 90 దరఖాస్తులు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 90 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఆయా దరఖాస్తులు అధికారులకు ఇస్తూ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ మదన్ మోహన్, సీఈఓ చందర్, =ఋా వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలోస్వామి వివేకానంద విగ్రహం కు పూలమాల

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి పట్టణంలో గల మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్నటువంటి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ ఈరాలాల్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జైపాల్ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, పేటా టి ఎస్ జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, నాగరాజు, నరేష్, నవీన్ కుమార్,అనిల్ , సిపిఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కామారెడ్డి

## ఎమద్యం మత్తులో డివైడరను డికోన ద్విచక్ర వాహనం



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పరిధిలో గోపాలాపురం గ్రామంలో కట్టవారిగూడెం గ్రామానికి చెందిన జబ్బీర్( 28) పని నిమితం కోసం కట్టవారిగూడెం నుండీ హుజుర్ నగరకు వెళుతున్న సమయంలో ద్విచక్ర వాహనం తేది అనగా సోమవారం మధ్యాహ్నం సమయంలో జబ్బీర్ (28) రహదారిపై డివైడర్ను ఢకోట్టింది. ఈ ప్రమాదంలో జబ్బీర్ కు తఅటిలో ప్రాణాపాయం తప్పగా తలకు తీవగాయాలయ్యాయి.తెలిపిన వివరాల ప్రకారం హుజుర్ నగర్ కు ప్రయాణిస్తున్న జబ్బీర్ ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్ను ఢకొట్టింది.దగరలో ఉన్న స్థానికులు108కి సమాచారం అందినవెంనే సిబ్బంది ఈఎంటీ ముత్తయ్య పైలట్ శ్రీనివాస్ లు సంఘటన స్థలాల చేరుకొని సిబ్బంది చికిత్స ఇస్తూ దగరలో ఉన్న ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించారు.



## కాంగ్రెసుతోనే నిరుపేదలకున్యాయం

గ్రామ సర్పంచ్ చంద్ర భూపాల రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు.

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చంద్ర భూపాల రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, గృహజ్యోతి పథకం కింద 900 విద్యుత్ పత్రాలు ప్రతి ఒక ఇంటికి గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మాఫీ సర్టిఫికెట్లను ఉచిత కరెంట్ పొందుతున్న లబ్ధిదారులకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందించడం జరిగిందని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్రంలో 52.82 లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని సూచించారు.పరిగి నియోజకవర్గంలో 43,276 మంది అర్హులుగా ఎంపికయ్యారు. మరియు మొత్తం రూ.106 కోట్లు మాఫీ చేయబడ్డాయని తెలిపారు.ప్రజా పాలనలో ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో అందరికీ ఉచిత కరెంట్ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేయలేని వారికి కూడా గృహజ్యోతి పథకం అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బొల్ల అరుణ భవాని,వార్డు మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్లి కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఒటర్, ఒర్, ఒశీ లకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, తీసీశీ వీణ,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

రక్తదానంలో కృషి చేస్తున్న సంస్థలకు జాతీయ పురస్కారాలను అందజేత 147 యూనిట్ల రక్తసేకరణ ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్రక్తదాతలను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి,ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమయని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్ బాలు,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లను అభినందించడం జరిగింది.వివేకానంద జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి రక్తదాతల 19వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో రక్తదాన కార్యక్రమాలలో కృషి చేస్తున్న సంస్థలకు,రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు,2025వ సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారికి మోటివేటర్ అవార్డులను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది.రక్త దాతల సేవలు వెలకట్టలేని వని వారిని అభినందించాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు.హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సహకారంతో రక్తదానం చేసిన రక్తదాతలకు బ్యాగులను అందజేసి తల సేమియా సికిల్స్ సొసైటీ,కెబిఎస్ బ్లడ్ బ్యాంక్,సిటీ న్యూరో,స్పర్శ, మాతృశ్రీ,మోక్ష, వేద గ్యాస్ట్రో వైద్యశాలలు,ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఫౌండేషన్ సహకారంతో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని 78 మందికి అవార్డులను అందజేసి అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల నిర్వహిస్తామని రక్త కొరతతో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే ఈ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.



## ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన

### కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం



ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త కామారెడ్డి ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.కరుణాకర్కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఐవిఎఫ్ నిరంతరం పాటుపడుతుందని వైశ్యుల కోసమే కాకుండా,సమాజ హితం కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎర్రం చంద్రశేఖర్,దొంతి సుధాకర్,కస్వ వెంకటేష్ లను కామారెడ్డి జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలువేరి మారుతికి అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు,అధిక సంఖ్యలో సంఖ్యలో ఆర్యవైశ్యులు ఐవిఎఫ్ లో బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు.దేశవ్యాప్తంగా ఐవిఎఫ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రిలిమ్స్ పాస్ అయిన వైశ్య అభ్యర్థులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, రక్తదానం,అన్నదానం,పేదలకు ఆర్థిక సహకారం,ఆడపిల్లల పెళ్ళిళ్లకు పుస్తే మెట్టల పంపిణీ,పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లాలో రానున్న రోజుల్లో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు కామారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా బుక్క రజని, చిలువేరి శ్రీదేవి,గజవాడ అన్నపూర్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎర్రం ఈశ్వర్,కౌడ ప్రవీణ్,దొంతి నిఖిల్,జిల్లా ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులుగా ఎల్లంకి సుదర్శన్ ఎర్రం విజయ్ కుమార్ పదిర కాశీనాథం,ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శి, యువజన విభాగం మహిళా విభాగం కమిటీలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్,ప్రధాన కార్యదర్శి రొంపల్లి సంతోష్,కోశాధికారి నరేష్, మహిళా విభాగం నాయకురాలు ఉప్పల స్వప్న,చందా భాగ్యలక్ష్మి, లంకెలపల్లి మంజుల,రాష్ట్ర నాయకులు కటకం శ్రీనివాస్,చింతల రజనీకాంత్,సంబు పాండయ్య, ఉప్పల నర్సింలు,నేత శ్రీనివాస్ లు, రామకృష్ణ,యువజన విభాగం రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.



## కార్తీక్ డెంటల్ క్లినిక్ ను

### సందర్శించిన ఎంపి చామల

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణ కేంద్రంలో కార్తీక్ డెంటల్ క్లినిక్ డా.అంబటి కార్తీక్ రాజు హాస్పిటల్ ను నూతన భవనంలోకి డెంటల్ క్లినిక్ ను మార్చడంతో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం హాస్పిటన్ ను సందర్శించారు .ఈ సందర్బంగా వారికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు.అదేవిదంగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు హైదరాబాద్ తరహాలో అత్యాధునిక పరికరాలతో మంచి సేవలు జనగామ ప్రజలకు అందించాలని డా" అంబటి కార్తీక్ రాజు ను కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ దన్వంతి,టిపిసిసి మెంబెర్ డా లక్ష్మీనారాయణ నాయక్,కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీ నిర్వహణపై కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన శిక్షణ.

ప్రజా గొంతుక (జనవరి 12) కాల్వ శ్రీరాంపూర్ :మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో భాగంగా నర్సరీ నిర్వహణ గురించి కార్యదర్శి, పీల్డ్ అసిస్టెంట్ లకు శిక్షణ నిర్వహించరు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని తారుపల్లి గ్రామం లో ఎంపీడీఓ రామ మోహన చారి,పారెస్ట్ అధికారి మంగీలాల్,వాయు కుమార్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆధ్వర్యంలో మండలంలోని 24 గ్రామపంచాయతీల, కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు నర్సరీ ప్రారంభ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బ్యాగు ఫిల్లింగ్ చేయడం, కన్వెన్షన్ చేయడం గురించి వివరించారు. అలాగే గడ్డి కలుపు తీయుట, పురుగుల నివారణ తదితర అంశాలపై ప్రయోగాత్మకంగా వారికి ఎంపీడీఓ, ఫారెస్ట్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్,ఏపీవో మంజుల, సర్పంచ్ గాజరవేణ స్వరూప, సథయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు మమత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్స్ ఉన్నారు.



## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన మహోన్నత స్వామి వివేకానంద.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు ఈడిగి రాములు ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ యువజన దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన మహోన్నత వ్యక్తి,యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం గర్వాంగా ఉందని కొనియాడారు.ముఖ్యంగా యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన గొప్ప వ్యక్తి వివేకానంద అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం ఉప అధ్యక్షులు డ్యాగ శంకర్,కార్యదర్శి పులి రాఘవేందర్,మహ్మదాబాద్ సత్తయ్య,దోరెపల్లి శ్రీధర్,యువకులు రాఘవేంద్ర చారి,వడ్ల వెంకన్న,దేవేందర్,డ్యాగ శ్రీశైలం,రమేష్,విష్ణు,లక్ష్మణ్, రాములు,గుండయ్య పాల్గొన్నారు.

# కర్ణగిరి చర్చిలో మొక్కు తీర్చుకున్న ఎస్సీ కాలనీ టీ ఆర్ ఎస్ కార్యకర్తలు

బోనకల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాము సర్పంచ్ బానోతు జ్యోతి, కొండ ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్





బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి ఘన విజయం సాధించడంతో ఆనందోత్సాహాల్లో మునిగిన ఎస్సీ కాలనీవాసులు ఖమ్మం కర్ణగిరి చర్చిలో ప్రత్యేక మొక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతి సౌభ్రాతృత్వాలు కొనసాగాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రార్థించారు.ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మొక్కు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఐక్యత, సామరస్యం నెలకొని ఉన్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ కొండ పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి కోసం మరియు మా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఎస్సీ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. బోనకల్ గ్రామ ప్రజల ఆశలను నిరాశ పరచకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం కాలనీవాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కొత్త ప్రజాప్రతినిధిని కోరారు. ఎన్నికల అనంతరం శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ మొక్కు కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ అంతోటి శ్రీను, ఆరవ వార్డ్ మెంబర్ అంతోటి సునీత, 11వ వార్డు మెంబర్ ఉప్పర శ్రీను మరియు బోనకల్ గ్రామ ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్బంగా కొయ్యలగూడెం గ్రామలో యువజన దినోత్సవ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న, బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, మాజీ సర్పంచ్ గడ్డం నర్సింహా, మాచర్ల కృష్ణ, గడ్డం జయశంకర్, జెల్ల పాండు, రచ్చ ఉపేందర్, మాదూరి నగేష్,పిల్లలమర్రి సుజాత గౌతమి కొయ్యడి ఎల వరమ్మ,అమర్నాథ్ వెంకటేశం గౌతమ్ వెంకటేశం నరేష్ స్వామి గౌడ్ శ్రీనివాస్ సైదులు రాజు సురేందర్ శ్రీరాములు తుకారం వినోద్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం13 జనవరి2026



# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ కరపత్రం ఆవిష్కరించిన అడ్ హక్ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 23న సూర్యాపేట జిల్లా లో నిర్వహిస్తున్న 4వ మహాసభ పెద్ద ఎత్తున జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా అడ్ హక్ కమిటీ నాయకులు ప్రకటించారు. ఈ మహాసభ కు సంబంధించిన కరపత్రాన్ని కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘం మహాసభలు జరుగుతున్నాయని, అందులో భాగంగా 23న సూర్యాపేట జిల్లా మహాసభ జరుపుతున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని, జర్నలిస్టుల సమస్యలపైపోరాడుతున్నది కేవలం తమ సంఘమే అని,సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు.జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలైన అక్రిడిటేషన్లు, ఇండ్లు,ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు, పెన్షన్, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, ఉచిత బస్ పాస్ తదితర డిమాండ్ల సాధనకు టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలకు జిల్లాలోని జర్నలిస్టులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో కన్వీనర్లు ముషం హరిప్రసాద్, లింగాల సాయిబాబా, నందిపాటి సైదులు, శ్రీరామల కృష్ణ, తాందార్ పల్లి శ్రీనివాస్, గూడపూరి ప్రభాకర్, పాల్వాయి అజయ్, పి. సతీష్, ఎస్. సైదులు తదితరులు పాల్గొన్నారు

# అక్షరాలు దిద్దించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్



-మల్దకల్ నియర్ కళాశాల స్టూడెంట్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల 4వ రోజు కొనసాగిన ఎన్ఎ స్ఎస్ శీతాకాల ప్రత్యేకశిబిరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో భాగంగా యూనిట్-1నేతువానిపల్లి మరియు యూనిట్-2 నేతువానిపల్లి తండాలలో వాలంటీర్లు విభిన్న రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా మొదట ఆయా గ్రామాలలో ర్యాలీ ద్వారా ఓటు హక్కు వినియోగం,అక్షరాస్యత పైన,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పి తెలియజేసే అవగాహన ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. ఈ రోజు స్వామి వివేకా నంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయన గొప్పతనాన్ని వాలంటీర్స్ కు తెలియచేయడం జరింగింది.శ్రమించడం,జ్ఞాన్నాన్నిపొందడం ,ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం ఆయన నుంచి నేర్చుకోవాలి అన్నారు తదుపరి నేతువానిపల్లి, నేతువానిపల్లి తండాలలో ప్రధాన రహదారుల గుండా ఉన్న కంప చెట్లను ,మురికి కాలువలు శుభ్రంగా చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో సర్వే ద్వారా నిరక్ష్యరాశ్యత ఎక్కువగా ఉంది అని గ్రహించిన వాలంటీర్ లు కనీసం ఇద్దరికి సంతకం నేర్పించాలి అని గ్రహించి ప్రాక్టీస్ చేయించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ ,మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్ఎ1 రామాంజనేయులు గౌడ్ ,యూనిట్ ఎ2భాగ్యలక్ష్మి మరియు =ూా నుండి ముఖ్య వక్తలుగా శ్రీకాంత్,రంగస్వామి,తిరుమలేష్,వాలంటీర్లు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పశుగుణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గొల్లగూడెంలో ప్రారంభమైన పశు వైద్య శిబిరము.- .సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి..కార్యక్రమంలో పాల్గొన్న పశు వైద్యులు డాక్టర్ అనాస్ మందాని,గ్రామ ప్రజలు....మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో జిల్లా పశు గుణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి, ఉప సర్పంచ్ కృష్ణా నాగలక్ష్మి రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పశువులలో వస్తున్న వివిధ రకాల వ్యాధులు ప్రభలం కాకుండా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామంలో గేదలున్న వారందరూ కూడా వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు, అదేవిధంగా పోషక లోపు ఉన్న గేదెలకు వివిధ రకాల మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ అనాస్ మందాని, జే ఓ నాగరాజు, సిహెచ్ఓ చుక్కారావు, సూపర్వైజర్ శివకృష్ణ, గోపాల్ మిత్ర సత్యనారాయణ, రమేష్, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబరు దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇసనపెల్లి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి,రాంబాబు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు: డాక్టర్. మట్టా దయానంద్ విజయకుమార్:



సత్తుపల్లి జనవరి 12ప్రజా గుంతక న్యూస్ : సత్తుపల్లి మండలం. వేంసూరు టూ,విజయవాడ రోడ్ లో, రాణి ఫంక్షన్ హాల్ డాక్టర్ : మట్టా దయానంద్ విజయ్ కుమార్, పుట్టినరోజు ఘనంగా జరిగింది.సందర్భంగా, ర్యాలీ లో, పాల్గొని, మోటార్ బైక్ మీద,వస్తూ ఉండగా, రోడ్డు క్రాస్ అయ్యే క్రమంలో, విజయవాడ వెళుతున్న కారు. స్పీడ్ గా రావడంతో బైక్కు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో, గాయపడిన విలేఖ ప్రజా గొంతుకు విలేఖరి, రాంబాబు కు బలంగా ఢీకొనడంతో,వెన్నుపోసుకు బలమైన గాయాలు తగిలాయి, కాలు ప్యాక్చర్ అయింది. సమయంలో, స్పృహ తప్పి పడిపోయాడు, వెంటనే అక్కడ ఉన్నవారు,వచ్చి, లేపి రఘురాం హాస్పిటల్ లో, జాయిన్ చేశారు. వెన్నుపూసకి బలంగా తగలడంలో ఎక్సరే తీసినారు. బాగా నొప్పి రావడంతో, ఖమ్మం తీసుకెళ్లాలని తెలియజేశారు. ఖమ్మంలో వేద హాస్పిటల్లో ఎంఆర్ఐ సిటీ స్కానింగ్ తీసినారు. బ్యాక్ సైడ్ అంటే వెన్నుపూస బాగా కదిలి,బాగా ఉబ్బింది.స్వెల్లింగ్ వస్తుందని, డాక్టర్ తెలియజేశారు. టూ, మంత్ రెస్ట్ తీసుకోవాలని తెలిపారు.ఈ ప్రమాదం జరిగిందని తెలియజేసిన వెంటనే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సిద్ధారం గ్రామం వచ్చి, రాంబాబు ను,పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడుగు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. హాస్పిటల్ లో తీసిన స్కానింగ్ ఎక్రే ఎంఆర్ఐ. రిపోర్టులను పరిశీలించారు.మరియ రెస్ట్ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు సిద్ధారం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు చౌటుప్పల్ పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి వివేకానంద ఈరోజున జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు ఎందుకంటే ఆయన ఆలోచనలు యువతకు స్ఫూర్తినిస్తాయి అని అన్నారు ఆయన గురువు రామకృష్ణ పరమహంస బోధనల ద్వారా ప్రభావితులై భారత దేశ సంస్కృతి వేదాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి కాసుల వెంకటేశం గౌడ్ ఎడ్ల మహేశ్వర్ రెడ్డి మున్సిపల్ ఉపాధ్యక్షులు వంగాల రమాకాంత్ గౌడ్ నల్ల శివప్రసాద్ యాదవ్ పర్నే శేఖర్ రెడ్డి కంచర్ల వెంకట్ రెడ్డి గుండపల్లి వెంకట్ రెడ్డి భూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి తరుణ్ గణేష్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా.

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.ప్రజా గొంతుక న్యూస్/రామగుండంరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు.అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.




## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, బొంతు రాంబాబు,



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మోడీ ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంద రాంబాబు కొడుకుని ఇచ్చారు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార జాత లో ఆయన పాల్గొని మాట్లాడారు, దేశాన్ని నష్టపరిచే ప్రజా వ్యతిరేక విధానాలను మోడీ అవలంబిస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ప్రచారం జాత నిర్వహిస్తున్నామన్నారు జిల్లాలో ప్రారంభమైన ప్రచార జాత సోమవారం మండల కేంద్రానికి చేరుతుందని తెలిపారు దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక శ్రామిక రైతు వ్యతిరేక విధానం ఎండగాడుతూ దేశవ్యాప్తంగా, 1,5,000 గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానం ప్రధానంగా జాతీయ ఉపాధి హామీ పనిని పేరు మారుస్తూ బిల్లు పేరిట తీసుకొచ్చారని దీన్ని ఆపివేయాలన్నారు 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ గా మార్చారన్నారు విద్యుత్ సంస్కరణల బిల్లు తీసుకొచ్చారని వీటిని ఆపివేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలో రాష్ట్రంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు జిల్లా నాయకులు తుమ్మ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రమ్య, వీరన్న, దాసరి ,మహేష్, రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, సిఐటియు నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, చల్లా నాగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# గార్ల,బయ్యారం సీఐ రవీందర్ యాదవ్ కు బాధ్యతలు.

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 12 గతంలో సీఐ గా విధులు నిర్వహించిన రవికుమార్ బదిలీపై ఐజి ఆఫీస్ కు అటాచ్ చేసినట్లు సమాచారం.అతని స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల సీఐగా విధులు నిర్వహించిన రవీందర్ యాదవ్ సోమవారం గార్ల,బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నేటి యువతకు స్వామి వివేకానంద ఒక ఆదర్శం స్ఫూర్తిదాయకం

– మల్దకల్ మండల బిజెపి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం లో స్వామివివేకానంద 163 వ జయంతి కార్యక్రమాన్నిమల్దకల్ మండల బిజెపి అధ్యక్షులు బి. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ.. బి.తిరుపతిరెడ్డి స్వామి వివేకానంద గురించి మాట్లాడుతూ..స్వామి వివేకానంద ఎంతో క్రమశిక్షణతో విలువలతో కూడిన జీవితం గడుపుతూ భారతదేశ సంస్కృతిని సాంప్రదా యాలను ఆచారాలను యావత్ ప్రపంచానికి తెలియజేసినటువంటి ఒక గొప్ప ఆదర్శవాదని తెలిపారు.నేటి యువ తకు ఆయన ప్రబోధించినటువంటి బోధన లు ఎంతో ఆదర్శనీయమని అతని యొక్క క్రమశిక్షణ దేశభక్తి ఆత్మవిశ్వాసం నేటి సమాజానికి ఎంత స్ఫూర్తిదాయకమని తెలియజేశారు ఆనాడు అమెరికాలో చికాగో సమావే శంలో జరిగినటువంటి సాంస్కృతిక సమ్మేళనంలో స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతిని సాంప్రదా యాలను యావత్ ప్రపంచానికి గుర్తుచేసిన అంశం ఎంతో ముఖ్యమై నటువంటిదని ఆనాడు భారత దేశ సంస్కృతిని యావత్ ప్రపంచ దేశాలు గుర్తించాయని కొనియాడ పడ్డాయని తెలియజేశారు. యువత స్వామి వివేకనంద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి భారతదేశానికి సంస్కృతికి పాటుపడాలని అలాగే వివేకనంద జీవితం ప్రతి ఒక్క విద్యార్థికి స్ఫూర్తిదా యకమని అతని మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమం జిల్లా కౌన్సిలర్ నెంబర్ రెడ్డప్ప, మధ్యల బండ వెంకటేష్, వాసిరె డ్డి, బలరాము, మద్దల బండ అయ్యప్ప, సద్దలోనినిపల్లి నరసింహులు,గోకారి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## దొంగతనాలు అరికట్టేందుకే పోలీసులు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నారు.



ఎస్సై సులువ వెంకటేష్. ప్రజా గొంతుక (జనవరి 12) కాల్వ శ్రీరాంపూర్ :సంక్రాంతికి ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకటేష్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు ఊళ్లకు వెళ్లేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్ సోమవారం సూచించారు. దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నారని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తాళం వేసి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## దేవాలయ ప్రాంగణం లో వేలం పాట

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) ఆందోల్ మైసమ్మ దేవస్థానం దండు మల్కాపురం గ్రామం చౌటుప్పల్ మండలం నందు దేవస్థానం సంబంధించిన 1, కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకోన హక్కు ,2, కిరాణా జనరల్ స్టోర్ నిర్వహించు కొను హక్కు 3, సీ. సి కెమెరాలు నిర్వహణ హనకు వేళములు తేదీ 13/01/ 2026 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు దేవాలయ ప్రాంగణంలో నిర్వహించబడును కావున ఆసక్తిగల వారు పాల్గొనవలసిందిగా కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు తెలియజేశారు.

## యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,



సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ.ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్కపాక సురేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ రాజయ్య,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ ,పాల్గొని క్రీడాజ్యోతిని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ, పట్టణ స్థాయిలోని క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకోవాలని సూచించారు. సీఎం కప్ ద్వారా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో సీనియర్ క్రీడాకారులు గుణపతి, అమీర్ శెట్టి రాజలింగం, అబ్బయ్య గౌడ్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్,పేట కార్యదర్శి దాసరి రమేష్, గెల్లు మధుకర్, ఆలేటి సంపత్, వెంకటేష్, ప్రణయ్, సత్యం, శివ, ఎల్లె రాజు అజ్జుతో పాటు పలువురు క్రీడాకారులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తిరుమలాపూర్ గ్రామంలో ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు

జగిత్యాల జిల్లా జనవరి 12 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో శ్రీ తిరుమల సహకార సంఘం వద్దే ఓబన్న జయంతిని అధ్యక్షులు గండికోట దేవేందర్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి గంగాధర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటంలో ఆయనకు సహాయకుడిగా ఉంటూ వడ్డే ఓబన్న చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దండ్ల మహేష్ కుల సభ్యులు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వార్డ్ మెంబర్ గట్టు మల్లేష్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామ 8వ వార్డ్ సభ్యులు గా ఎన్నికైన గట్టు మల్లేష్ ముదిరాజ్ ని పిపల్ పహాడ్ గ్రామానికి చెందిన సిలివేరు నరేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతోసత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెట్టు మహేశ్వర్ శీర్కా రంగారెడ్డి పానుగోతి జేగురా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గద్వాలలో శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలు..

– గద్వాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘశీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆంజనేయులు విశ్వశాంతి మహా యజ్ఞాన్నికి తన వంతు సహాయంగా స్వామి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ కి 50,000/- యాభై వేల రూపాయలను గద్వాల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) మరియు 23 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులుఅందించడం జరిగింది.గద్వాలలో శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో భాగంగా...గద్వాల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి).. మరియు 23వ, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నేడు విశ్వశాంతి మహా యజ్ఞానికి తన వంతు సహాయం గా స్వామి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపనంద కి 50,000 యాభై వేల రూపాయలనుధర్మ కార్యానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులువారి దంపతు లకు మరియు వారి కుటుంబ సభ్యులకు కు స్వామి వారి ఆశీస్సులు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కరెంట్ శ్రీనివాసులు, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, జర్నలిస్టు రామాంజనేయులు, చాపల దౌలు,దౌదర్ పల్లి మధు, కొత్త గణేష్, దరూర్ కర్రెప్ప తదితరులు ఉన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:12 నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రంలో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ శివలీల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పోతులపాటి నాగమణి, పాలకూరి కవిత, కారింగు నాగమణి, సరిత, ఆపిల్ తదితరులు పాల్గొన్నారు

## నేటి యువతకు స్వామి వివేకానంద ఒక ఆదర్శం స్ఫూర్తిదాయకం



– వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజ్జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్ట ణంలో గల 2023 బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ ఇంటిదగ్గర స్వామి వివేకానంద 163 వ జయం తి కార్యక్రమాన్ని వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు స్వామి వివేకానంద గురించి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఎంతో క్రమశిక్షణతో విలువలతో కూడిన జీవితం గడుపుతూ.. భార తదేశ సంస్కృతిని సాంప్రదాయాలను ఆచారాలను యావత్ ప్రపంచానికి తెలియజేసినటువంటి ఒక గొప్ప ఆదర్శవాదని తెలిపారునేటి యువతకుఆయనప్రబోధించినటువంటి బోధనలు ఎంతో ఆదర్శనీ యమని అతని యొక్క క్రమశిక్షణ దేశభక్తి ఆత్మవిశ్వాసం నేటి సమాజానికి ఎంత స్ఫూర్తిదాయ కమని తెలియజేశారు ఆనాడు అమెరికాలో చికాగో సమావేశంలో జరిగినటువంటి సాంస్కృతిక సమ్మేళనంలో స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతిని సాంప్రదా యాలను యావత్ ప్రపంచానికి గుర్తుచేసినఅంశం ఎంతో ముఖ్యమై నటువంటిదని ఆనాడు భారత దేశ సంస్కృతిని యావత్ ప్రపంచ దేశా లు గుర్తించాయని కొనియాడ పడ్డా యని తెలియజేశారు నేటి యువత స్వామి వివేకనంద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి భారతదేశానికి సంస్కృతికి పాటుపడాలని అలాగే వివేకనంద జీవితం ప్రతి ఒక్క విద్యార్థికి స్ఫూర్తిదాయకమని అతని మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అనుసరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండలాలు మాజీ అధ్యక్షులు నరసింహ తనగల రవి గౌడు వడ్డేపల్లి టౌన్ ప్రధాన కార్యదర్శి సంజన తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం13
జనవరి2026



# స్వామి వివేకానంద ఆశయాలు సాధిద్దాం..

యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద.భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన మహోన్నత స్వామి వివేకానంద.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్,రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువజన దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన మహోన్నత వ్యక్తి,యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం గర్వాంగా ఉందని కొనియాడారు.ముఖ్యంగా యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన గొప్ప వ్యక్తి వివేకానంద అన్నారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గృహ జ్యోతి ప్రయోజనాన్ని ప్రజలకు వివరించాలి

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) విద్యుత్ ఉద్యోగులు తెలంగాణ రైసింగ్ లో భాగంగా గృహజ్యోతి ఇంటింటికి ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్ ఇస్తున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కప్రజలకు సందేశాన్ని మరియు సంక్రాంతి శుభాకాంక్షలు లేక ద్వారా తెలిపారు ఉద్యోగులు ఆ లేఖలను ప్రతి ఇంటికి ఇచ్చుకుంటూ గృహ జ్యోతి ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు చౌటుప్పల్ మండలంలో సుమారు 15,600 కుటుంబాలు గృహజ్యోతి లబ్ధి పొందుతున్నారని మరియు 5600 మంది వ్యవసాయ వినియోగదారులు లబ్ధి పొందుతున్నారని చౌటుప్పల్ విద్యుత డి ఈ డి ఎస్ మల్లికార్జున తెలిపారు అలాగే చౌటుప్పల్ విద్యుత్ డి ఈ డీఎస్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు పట్టణంలో ఇంటింటి తిరిగి లేఖలను ఆ కుటుంబాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ విద్యుత్ ఏ ఈ సతీష్ లైన్మెన్ తిరుమలయ్య మీర్జా షకీల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణికి 72 ఫిర్యాదులు

– అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధా న్యతనిస్తూ ఫిర్యాదులను సత్వర మే పరిష్కరించాలని జిల్లా అదన పు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికా రులకు ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి 72 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్వామి వివేకానంద ఒక ఆదర్శం స్ఫూర్తిదాయకం



– వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజ్ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రం శాంతినగర్ పట్ట ణంలో గల 2023 బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ ఇంటిదగ్గర స్వామి వివేకానంద 163 వ జయం తి కార్యక్రమాన్ని వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు స్వామి వివేకానంద గురించి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఎంతో క్రమశిక్షణతో విలువలతో కూడిన జీవితం గడుపుతూ.. భార తదేశ సంస్కృతిని సాంప్రదాయాలను ఆచారాలను యావత్ ప్రపంచానికి తెలియజేసినటువంటి ఒక గొప్ప ఆదర్శవాదని తెలిపారునేటి యువతకుఆయనప్రబోధించినటువంటి బోధనలు ఎంతో ఆదర్శనీ యమని అతని యొక్క క్రమశిక్షణ దేశభక్తి ఆత్మవిశ్వాసం నేటి సమాజానికి ఎంత స్ఫూర్తిదాయ కమని తెలియజేశారు ఆనాడు అమెరికాలో చికాగో సమావేశంలో జరిగినటువంటి సాంస్కృతిక సమ్మేళనంలో స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతిని సాంప్రదా యాలను యావత్ ప్రపంచానికి గుర్తుచేసినఅంశం ఎంతో ముఖ్యమై నటువంటిదని ఆనాడు భారత దేశ సంస్కృతిని యావత్ ప్రపంచ దేశా లు గుర్తించాయని కొనియాడ పడ్డా యని తెలియజేశారు నేటి యువత స్వామి వివేకనంద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి భారతదేశానికి సంస్కృతికి పాటుపడాలని అలాగే వివేకనంద జీవితం ప్రతి ఒక్క విద్యార్థికి స్ఫూర్తిదాయకమని అతని మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అనుసరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండలాలు మాజీ అధ్యక్షులు నరసింహ తనగల రవి గౌడు వడ్డేపల్లి టౌన్ ప్రధాన కార్యదర్శి సంజన తదితరులు పాల్గొన్నారు.

# యువత అంటే ఆలోచనలలో నూతనత్వమన్న స్వామి వివేకానంద స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలి



జగిత్యాల జిల్లా జనవరి 12 ప్రజా గొంతుక న్యూస్ నేటి యువత కళ్లలో సాధించాలనే లక్ష్యంతో పాటు హృదయంలో దేశం కోసం తపన ఉండాలని ఇనుప కండరాలు ఉక్కు నరాలతో వజ్రాయుధం లాంటి సంకల్పంతో యువజనలు ముందుకు రావాలని యువత అంటే ఆలోచనలలో నూతనత్వమని స్ఫూర్తి నింపిన వివేకానందడు నేటి యువతకు ఆదర్శం కావాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు.సోమవారం సి ప్రభాకర్ స్మారక గ్రంధాలయంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు రాస భూమయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ మనలో ఉన్న శక్తిని మనమే నమ్మాలని నిన్ను నీవు నమ్మిన రోజే ప్రపంచం నిన్ను నమ్ముతుందని యువతకు ఆత్మవిశ్వాసం నేర్పిన మహానుభావుడు స్వామి వివేకానందుడు అన్నారు.ఆయన బోధించిన: ధైర్యం, కర్తవ్యబద్ధత, సేవా భావం, ఆత్మవిశ్వాసం ఈ నాలుగు గుణాలే భారతదేశ భవిష్యత్తుకు పునాదులని ఈ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రతి యువకుడు తన జీవితాన్ని ఒక లక్ష్యంగా మార్చుకుని సమాజానికి వెలుగునిచ్చే దీపంలా నిలవాలని పేట భాస్కర్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రాములు, జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు, న్యాయవాది వొటారికారి శ్రీనివాస్, వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాచకొండ పెద్ద దేవన్న, సిపిఐ సీనియర్ నాయకులు ఎం డి మౌలానా, గ్రంథాలయ నాయకులు నామ్తాబాద్ రాజు, రాకేష్, రాజగణేష్, గోపం లక్ష్మీ నారాయణ, డా.వడ్లకొండ ప్రకాష్, అందే వంశీ, న్యాయవాదులు ఎం గంగాధర్,రాసబత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమీర్ పేట్ నక్ష బాటపై కలెక్టర్ కి వినతిపత్రం





(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామంలో సర్వేనెంబర్ 141 మరియు142 మరియు 144 ముస్లిం కబరస్తాన్ భూమిని మరియు సర్వే నెంబర్ 110 మరియు111 చెరువు నక్ష బండ్ల బాట కబ్జాను ఆపాలని మహేశ్వరం మండలం డిప్యూటీ ఎమ్మార్వో మరియు తాసిల్దార్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వేర్ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామంలో సర్వేనెంబర్ 141 మరియు 142 మరియు 144 ముస్లిం కబరస్తాన్ భూమిని సర్వే నంబర్ 110 మరియు 111 చెరువు నక్ష బండ్ల బాట కబ్జా చేయడం జరిగింది.అమీర్పేట గ్రామంలో చెరువుకు వెళ్లకుండా రైతులకు పొలాలకు వెళ్లకుండా ఈ యొక్క నక్ష బండ్ల బాటను అన్యాకృతంగా కబ్జాకు గురవుతుంది ఈ యొక్క కబ్జాను ఆపుటకై మహేశ్వరం డిప్యూటీ ఎమ్మార్వో మరియు తాసిల్దార్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వేర్ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు రెవెన్యూ సర్వే మరియు వక్ఫ్ బోర్డు జాయింట్ సర్వే చేయడం జరిగింది అయినా కొందరు వ్యక్తులు కలిసి అన్యాయంగా ముస్లిం కబరస్తాన్ భూమిని కబ్జా చేస్తున్నారు కనుక తక్షణమే ఈ యొక్క భూమిని కాపాడాలని అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ మరియు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ . కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్. మమ్మద్ ఇర్షాద్ .మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. అమీర్పేట గ్రామ పెద్దలు బస్వా యాదయ్య గౌడ్ . ఆవుల యాదయ్య.గ్రామ ముస్లింలు మహమ్మద్ మిస్కిన్ .మహమ్మద్ సలావుద్దీన్ . మహ్మద్ అలీ. మొహమ్మద్ హబీబుద్దీన్. మహమ్మద్ నురుద్దీన్. మహమ్మద్ ఆరిఫ్. రైతులు. మురళి. డబ్బు జంగయ్య. బసవ యాదయ్య. నీరేటి కృష్ణయ్య. తాళ్ల అంజయ్య. నీరెటి జగన్. నీరెటి. రాములు. చేగురి రాఘవేందర్ . మహమ్మద్ సమద్. చాంద్ పాషా.తదితరులు పాల్గొన్నారు

# పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థికంగా ఎదుగుతారు - సర్పంచ్ శిరీష..

నూతనంగా పశువుల స్టాండ్ ప్రారంభించిన...పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి..



మల్లకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశువైద్య శిబిరం వద్ద నూతనంగా పశువుల స్టాండ్ సర్పంచ్ శిరీష అల్వాల రాజశేఖర్ సహకారంతో ఏర్పాటు చేసిన మండల పశు వైద్య అధికారులు డాక్టర్ ఉష, డాక్టర్ వినయ్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కే.శిరీష అల్వాల రాజశేఖర్ రెడ్డి పాల్గొని పశువుల స్టాండ్ ప్రారంభించారు..ఈ సందర్భంగా లిడాక్టర్ ఉష మాట్లాడుతూ పశువులకు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని, 47 పశువులకు చికిత్స,15దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించటం జరిగిందని,40 గొర్రెలు మరియు మేకలకు 50 కోళ్లకు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.సకాలంలో పశువుల ఎదను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలని,ఏడాదికి ఒక పశువుకి ఒక దూడ వచ్చేలా చూసుకోవాలని,కృత్రిమ గర్భధారణ వల్ల గ్రామాలలో మేలు జాతి పశు సంపద పెరిగి తద్వారా తలసరి పాల ఉత్పత్తి పెరుగుతుందని డాక్టర్ ఉషలిపాడి రైతులకు చెప్పడం జరిగినది.లిగ్రామ సర్పంచ్ కే శిరీష రాజశేఖర్ రెడ్డి పశు పోషకలతో మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, పశువుల సంరక్షణలో పోషకలు తగ్గిన శ్రద్ధ చూపాలన్నారు.ఇలాంటి ప్రత్యేక పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నరసింహ, వార్డు మెంబెర్స్, వెంకటేష్, పరుశురాముడు, సవారీ,గ్రామస్తులు, శివన్న, గోపాల్, ఉల్వ నర్సింహా,శ్రీశైలం, కిష్టన్న, నర్సింలు,ఎర్రన్న, నడిపన్న,ప్రభాకర్, ప్రశాంత్,నాగరాజు, రమేష్, ఓంశంకర్, పశువైద్య సిబ్బంది ఎం. రాముడు, మధు తదితరులు పాల్గొన్నారు..



# జోనల్ కమిషనర్ హేమంత్ అధ్యక్షతన శానిటేషన్ రివ్యూమీటింగ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 12 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్‌లో జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్ అధ్యక్షతన శానిటేషన్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని అంతర్గత రహదారులు కూడా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో రహదారుల నిర్వహణ కూడా అదే స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త తొలగించాలని, ఫ్లై ఓవర్లను పూర్తిగా శుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి షాపు, కమర్షియల్ ఏరియాలో డస్ట్‌బిన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఇందుకు ఈ నెల 15వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. గడువు లోపల డస్ట్‌బిన్ ఏర్పాటు చేయని దుకాణాలపై పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు, అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నేతోనే పల్లి గ్రామంలో సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్

జోగులాంబ గద్వాల జిల్లామల్ధకల్ మండల పరిధిలోని నేతోనేపల్లి గ్రామంలో సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ లు క్రికెట్ మరియు టోర్నమెంట్ ప్రారంభిస్తూ..ఈ క్రీడలు యువతకు ఆరోగ్యకరమైన విషయా లకు ఉల్లాసానికి మేలు కరమైనవని ఆమె అన్నారు. అలాగే అన్ని రంగాల తో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలని మరియు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాల్గొని మన ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.

# విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే సంకల్పం



ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించాలన్నదే తమ సంకల్పమని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని జై కేసారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఉపసర్పంచ్ బోదాసు వెంకటేష్ స్వాతి ఇ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు.కాగా స్పందించిన ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ సోమవారం పాఠశాల ఆవరణలో వంటగది నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో, అది తయారయ్యే వాతావరణం కూడా అంతే ఆరోగ్యకరంగా ఉండాలన్నారు. సామాజిక బాధ్యతగా మా ఫౌండేషన్ తరపున ఈ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో వంటగది లేని విషయాన్ని తెలియజేయగానే, రూపాయి ఖర్చు లేకుండా తామే నిర్మిస్తామని ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముందుకు రావడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్,గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్,పాలమాకుల రాకేష్, భీమిడి సందీప్, బోదాసు నరేష్, బండమీది యాదగిరి, బోదాసు నరసింహ, వనం విజయ్ కుమార్, మాధగోని యాదయ్య, దొడ్డి గణేష్, తుపాకుల సాయి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాస్వామివివేకానంద జయంతి వేడుకలు




శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 12 (ప్రజాగొంతుక) : స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని నేషనల్ యూత్ డే వేడుకలను మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి కీలక శక్తి అని, స్వామి వివేకానంద ఉపదేశాలు నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. యువత లక్ష్యసాధనకు ఏకాగ్రతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి, కోటేశ్వరరావు, మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు, సత్యనారాయణ రాజు, రవి గౌడ్, రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్, రాజేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి , విజయేందర్, పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్, పవన్, బాబు ముదిరాజ్, రాము, మహేందర్ యాదవ్, ప్రసాద్, రాము యాదవ్, నగేష్, రెడ్డమ్మ, సాయి, శ్రీనివాస్, నవీన్, రాజు, శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్లలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 12 (ప్రజాగొంతుక) : భూగర్భ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ బి బ్లాక్, మాదాపూర్ విలేజ్, కావూరి హిల్స్ కాలనీలలో రూ.1 కోటి 91 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు, అదేవిధంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని రూ.1ఒక కోటి 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మాదాపూర్ డివిజన్ పరిధిలోని భిక్షపతి నగర్, ఇజ్జత్ నగర్, చంద్రనాయక్ తండా, హరిజన బస్తీ, అరుణోదయ కాలనీలలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు హమీద్ పటేల్, జగదీశ్వర్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని తెలిపారు. నిత్యం మురుగు నీరు పొంగే ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి, పనులను వేగంగా మరియు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని తెలిపారు. ఎలాంటి చిన్న సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, స్వచ్ఛమైన త్రాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణం ద్వారా ప్రజలకు శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. సీఎం.రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజిఎం శరత్ రెడ్డి, మేనేజర్ విక్రమ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు

# నేటి యువతరానికి వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకం



-సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ చౌటుప్పల్, మేజర్ న్యూస్: నేటి యువతరానికి స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకామని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో గల వివేకానందుని విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి యువతకే ఉందని అన్నారు. సమాజ హితం పట్ల యువకుల్లో స్ఫూర్తి నింపేలా ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టి యువతకు దిక్సూచిగాఉన్నట్లు తెలిపారు.దేశ భవిష్యత్తు పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు,యాదయ్య, కృష్ణ, ధన్ రాజ్, శ్రీశైలం, మల్లేష్, వెంకటేష్, శంకర్ వినోద్, మాధవి అశోక్, మణి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్స్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆంవిష్కరించిన..... జిల్లా విద్యాశాఖాధికారి బి.బిక్షపతి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:12 తెలంగాణా స్టేట్స్ నల్గొండ జిల్లా శాఖ 2026 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖాధికారి బి.బిక్షపతి డి.ఈ.ఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ తండు భాను ప్రకాష్ గౌడ్, మురారి శెట్టి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నరేందర్ రెడ్డి, జిల్లా మండలాల బాధ్యులు కె.వీరాంజనేయులు, కె. వెంకటేశ్వరరావు, కె.పర్వతాలు, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.అశోక్ రెడ్డి, జి. శివ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం13 జనవరి2026

# మృతిని కుటుంబానికి 100 కిలోల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు.

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ)జనవరి 12::మద్దూరు(దూల్మిట్ట) సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన కొడిదల శ్రీకాంత్ ఇటివలే మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేక పాల మల్లేశం, గాగిళ్ళాపుర్ గ్రామ ఉప సర్పంచ్ గొడుగు బాలరాజు లు,



సోమవారం మృతుని నివాసానికి చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా తమ వంతు ఆర్థిక సహాయంగా 100 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి అందజేశారు. భాగంగా వారు మాట్లాడుతు, శ్రీకాంత్ అందరితో సన్నిహితంగా అందరి మధ్య కలిసి మెలిసి అన్నదమ్ముల్లా ఉండేవాడని, అటువంటి వ్యక్తి మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి వెంట గాగిళ్ళాపుర్ గ్రామ వార్డ్ సభ్యులు సలాది కలవ్వ రామస్వామి, యామ కవిత బాబు, మేక కనకయ్య, మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నారదాసు అశోక్, గొడుగు ప్రశాంత్, కోడిదల ఎల్లయ్య, కొడిదల రాజు, పుప్పాల కనకయ్య, తవిటి సత్యనారాయణ, పుప్పాల నరేందర్, నారదాసు భాస్కర్, యామ అభిరామ్, నారదాసు శివ తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎల్ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రజా గొంతుక న్యూస్,( జనవరి 12)సూర్యాపేట: విద్యారంగ అభివృద్ధిలో ప్రైవేటు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు కూడా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పరిమిత వసతులు, ఎన్నో సవాళ్ల మధ్య కూడా ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ విద్యారంగానికి విశేష సేవలు చేస్తున్నారని ప్రశంసించారు.నేటి విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ బోధనా పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. టెక్నాలజీ ఆధారిత బోధనతో విద్యార్థుల అవగాహన, ఆలోచనా శక్తి మరింత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి పి టి ఎల్ ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జే. నరసింహారావు మాట్లాడుతూ, ప్రైవేటు ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలు, గౌరవం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్యాలెండర్ ద్వారా ఉపాధ్యాయుల్లో ఐక్యత, సంఘబలం మరింత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎం. సోమరాజ్, గోపాల్ దాస్, శ్రీరాములు టి పి టి ఎల్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదాస్ కృష్ణ, కోశాధికారి డి. నాగమణి, సహాయ కార్యదర్శులు జి. రమేష్ రాజశేఖర్, కీత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో నేడు ఏ ఎల్ ఎం ఎస్ ఈ సమావేశం ... హాజరైన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కె.వి....

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంగన్వాడి ఏఎల్ఎంఎస్ఈ సమావేశం అన్నారుగూడెం 8 వ అంగన్వాడి కేంద్రం నందు సోమవారం ఉదయం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్



కొమ్మినేని వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడి టీచర్ల సమక్షంలో జరిపించారు, అనంతరం చిన్నపిల్లలకి అక్షరాభ్యాసాలు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ద్వారా జరిపించారు. అనంతరం కార్యక్రమాలను ఉద్దేశించి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు గర్భిణీ స్త్రీలు,చంటి పిల్లలు యోగక్షేమలతో ఉన్నారు అంటే కేవలం అంగన్వాడి కేంద్రాల పనితీరేనని,వారు నిరంతరం మాతా శిశు సంరక్షణలో ప్రత్యేక పర్యవేక్షణలలో ఉంటూ వారిని కంటికి పాపల చూసుకుంటున్నారని ఆయన అన్నారు.ఏదేమైనా మీ అంగన్వాడి కేంద్రాల పనితీరు చాలా సంతృప్తినిస్తోందని ఇదే పనితీరు భవిష్యత్తులో కూడా పోషిస్తారని,రానున్న రోజుల్లో పంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కృత నిశ్చయంతో పనిచేసి గ్రామాన్ని సంపూర్ణ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం నూతనంగా సర్పంచ్ ఉప సర్పంచ్ గా ఎన్నికై మొదటిసారి అంగనవాడి కేంద్రానికి విచ్చేసిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు లను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఏ ఎస్ డిపిఓ నవ్య, సూపర్వైజర్ సత్యవతి,పల్లె దవాఖాన వైద్యులు గోపి,స్థానిక అంగన్వాడి సెంటర్ టీచర్ నాగమల్లేశ్వరి,క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు,ఏఎన్ఎం లు, పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# పూజిత జన్మదిన వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నేట్టంపాడు గ్రామానికి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకురాలు కుమార్తె పూజిత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి అలాగే ఈ జన్మదిన వేడుకలకు హాజరైన జిల్లా సేవా సంఘం చంటిబాబు హాజరై ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సోదరా సోదరీమణులు ఉన్నారు.

# నేటి యువతరానికి వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకం

-సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) నేటి యువతరానికి స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకామని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు..స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో గల వివేకానందుని విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి యువతకే ఉందని అన్నారు. సమాజ హితం పట్ల యువకుల్లో స్ఫూర్తి నింపేలా



ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టి యువతకు దిక్సూచిగాఉన్నట్లు తెలిపారు.దేశ భవిష్యత్తు పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు,యాదయ్య, కృష్ణ, ధన్ రాజ్, శ్రీశైలం, మల్లేష్, వెంకటేష్, శంకర్ వినోద్, మాధవి అశోక్, మణి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల డివిజన్ ఏర్పాటు చేయాలని ఎంపీ చామలకు జేపీసీ వినతి.

ప్రజా గొంతుక చేర్యాల : చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం చేర్యాల పట్టణానికి వచ్చిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లకు చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసి చేర్యాల ప్రాంత అస్తిత్వం,ఉనికి, ఆత్మగౌరవం ఈ ప్రాంత ఔనత్యం



చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పైనే ఉన్నదని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ వివరించారు. దీనిపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత తాను తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లా స్పందించి అవకాశం వచ్చిన ప్రతీ సందర్భంలోనూ అసెంబ్లీ సమావేశాల్లో లెవనెత్తుతూ ప్రభుత్వం దృష్టికి తీవ్రంగా తీసుకెళ్తున్నానని, ఎంపీ సహకారంతో రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. వారి వెంట మాజీ జడ్పీటీసీ లు గిరి కొండల్ రెడ్డి, కొమ్ము నర్సింగ రావు, ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, జేఏసీ నాయకులు అందే అశోక్, అందే బీరయ్య, బుట్టి సత్యనారాయణ, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, చంద శ్రీకాంత్, నంగి కనకయ్య, సుంకోజు రజిత, గోమారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అధ్యక్షులకుశుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

జగిత్యాల జిల్లా జనవరి 12 ప్రజా గొంతుక న్యూస్ పెగడపల్లి మండలం లోని నందగిరి గ్రామంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజాం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి బ్యాలెట్ పత్రాల ఎన్నికలు నిర్వహించి గెలిచిన అభ్యర్థికి నియామక పత్రం అందజేయడం జరిగింది అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మారంపల్లి స్వామి గారికి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పైన స్థానిక శాసనసభ్యులు సాంఘీఖ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పెద్దలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మారంపెల్లి శంకర్ ధ్యావ రమేష్ ఆరెల్లి సూర్య ప్రకాష్ మారంపెల్లి లచ్చయ్య అంజయ్య నర్సయ్య రవి సురేష్ మచ్చ రాజేష్ మచ్చ లక్ష్మీరాజాం మచ్చ అజయ్ మారంపెల్లి సుధాకర్ హన్మయ్య శ్రీనివాస్ దేవదాస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ మున్సిపాలిటీఎన్నికలకు

జనసేన పార్టీ పోటీకి సిద్ధంప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రధాన కార్యదర్శి రామ్ తాల్లూరి మరియు రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ సతీష్ రెడ్డి ల సూచన ల మేరకు హుజూర్ నగర్ పట్టణంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.26 వ వార్డ్ అధ్యక్షులు తోట మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, షేక్ హాసన్ మియా లు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డ్ లలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని, పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ సిద్దాంతలను గడప గడప కు తీసుకు వెళ్లాలని,ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇందుకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలిని తెలిపారు.ఈ కార్యక్రమం లో అన్ని వార్డ్ ల అధ్యక్షులు శీలం నాగరాజు, తోట ఆకాష్, గుంగంటి నాగరాజు,రెంటల పవన్ బండారు మహేష్,లచ్చిమాళ్ళ రమేష్, లచ్చిమాళ్ళ రాజేష్ దూలిపాలా ఉదయ్, సాధనల నాగరాజు, ఖమ్మం సైదులు, మీసాల ప్రవీణ్, ములకలపల్లి హరి, అత్కూరి సుధాకర్, అల్లవుద్దిన్, పాశం రాంబాబు, భీమిశెట్టి రవి కుమార్, భాస్కర్,గొనెలా యస్వంత్, వనమా అదిత్య కొట్టు రాజేష్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించండి



జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం, పోరాడే కమ్యూనిస్టులను గెలిపించండి. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించండి అని. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ విస్తృతస్థాయి సమావేశం (పిక్నిక్)లి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా, అవ్వా ర రామేశ్వరి, అధ్యక్షతన జరుగగా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ నివేదిక ప్రవేశం పెట్టగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ ట్రంపు ప్రపంచంలోని అన్ని దేశాలపై గుత్తాధిపత్యం కోసం బెదిరింపు చర్యలు చేస్తున్నారని, ఒక దేశ అధ్యక్షుడిని అరెస్టు చేయడం అనేక దేశాలను యుద్ధం వైపు ప్రోత్సహించడం, అతని పతనానికి దారితీస్తుందని అన్నారు. ట్రంపు ప్రపంచ వ్యతిరేక విధానాలు చేస్తుంటే మోడీ ప్రభుత్వం అతన్ని సంతోషపెట్టడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. ఒక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి అరెస్టు చేసిన విషయమై ప్రపంచ దేశాలన్నీ ఖండించాయని కానీ ట్రంప్ కు కోపం వస్తుందని భయంతో మోడీ మాత్రం మౌనం గా ఉన్నారని, అదేవిధంగా దేశంలోని ప్రభుత్వ సంస్థలు అన్నిటిని ప్రైవేటుపరం చేయడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా అడవుల్లో కొండల్లో ఉన్న ఖనిజ సంపదను ఆదాని, అంబానీ,లకు దోచిపెట్టడానికి మోడీ కృత నిశ్చయంతో ఉన్నాడని, అందులో భాగంగానే అడవులకు, గిరిజనులకు, రక్షణగా ఉన్న నక్సలైట్లను దారుణంగా హత్య చేస్తున్నారని, అడవుల నుంచి కొండల నుంచి గిరిజనులను తరిమి వేస్తున్నారని జాన్ వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగాచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే ఈ పథకానికి పేరు మార్చడంతో పాటు నిధులు కూడా తగ్గించి 40% రాష్ట్ర ప్రభుత్వాలు, 60 శాతం కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా చట్టాలు చేయడం పేదల కడుపులు కొట్టడమే నన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాద భావాజాలాలను పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను లేబర్ కోడ్లను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని, రానున్న కాలంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు మాట్లాడుతూ గ్రామాల్లో బిజెపి ప్రభుత్వం భావజాల వ్యాప్తి రోజురోజుకు పెరుగుతుందని ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతూ ఉంటే మన దేశంలో మాత్రం మూడ ఆచారాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో, సామాజిక అసమానతలు మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సోషలిస్టు దేశాల్లో ,ఎర్రజెండా పాలనలో ఆకలి, దారిద్రం ,దోపిడీ , అణచివేత, లేకుండా ప్రజలందరికీ విద్యా, ఉద్యోగం, ఉపాధి, అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో మాత్రం కులాల, మతాల ,పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, వైద్యం, సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్న గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ,తగిన నిధులు కేటాయించాలని అన్నారు. కమ్యూనిస్టులు గెలిచిన చోట నిస్వార్థంగా, గ్రామాల, మున్సిపాలిటీల, అభివృద్ధికై పాటుబడిన చరిత్ర ఉందని అన్నారు. కావున భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే ,ప్రజా సమస్యల పరిష్కారానికై ,ప్రజల మధ్యన ఉండే కమ్యూనిస్టులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , శ్రీనివాసచారి, యాదిరెడ్డి, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, దండా అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్, తూర్పునూరు మల్లేశం, గోసిక స్వామి, గుర్రం నరసింహ, కందగట్ల ఆనంద్, ఉష్కావుల రమేష్, బొడ్డు అంజిరెడ్డి, కామిశెట్టి ప్రభాకర్, జయమ్మ, ధర్మ రెడ్డి ,దశరథ,, తదితరులు పాల్గొనడం జరిగింది.



## పీజేఆర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 12 (ప్రజాగొంతుక) : దివంగత నేత మాజీ సీఎల్పీ నాయకుడు పి.జనార్దన్ రెడ్డి గొప్ప రాజకీయ నాయకుడని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం పీజేఆర్ 78వ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్ లతో కలిసి పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## కుడారై పాయసంఅందజేత

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 12)సూర్యాపేట: స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా భక్తులకు కుడారై పాయసం అందజేసిన దేవస్థానం ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల చార్యులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షాలు ఆశీస్సులు భక్తులందరికీ ఉండాలని ఆకాంక్షించారు. కూడారై పాయసం కార్యక్రమంలో ఆలయం ఈవో శ్రీనివాస్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మన జీవితంలో స్వచ్ఛదనం పచ్చదనం ఒక భాగం కావాలి."గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం"

ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి12::మద్దూరు(దూల్మిట్ట) మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇటబోయిన కనకచంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామంలో ఉన్నటువంటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉండే విధంగా పనులు చేపట్టారు. హెల్త్ సెంటర్ ముందు ఖాళీ ప్రదేశంలో పనిముట్లతో చెట్ల పొదలను చదును చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, మనం పీల్చడానికి స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. తాగే నీరు వాతావరణం కలుషితం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా మొక్క నాటి కాపాడుకోవడానికి ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల అంగన్వాడీ టీచర్లు అరుణజ్యోతి, చంద్రకళ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## తెలంగాణరాష్ట్రఎంప్లాయిస్,యూనియన్327డైరీనిఆవిష్కరించిన...

ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి.ప్రజా గొంతుక జిల్లాస్టాఫ్ రిపోర్టర్ఎద్దులదేవేందరరెడ్డిజోగులాంబ గద్వాల గద్వాల ఎస్ ఈ ఆఫీస్ నందు తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్327యొక్క నూతన సంవత్సర డైరీ నీ ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి చేతులమీదుగాఆవిష్కరింపచేయడంజరిగింది.ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగాడిఈఆపరేషన్ రాజు కుమార్ డిఈ ఎం అండ్ పి నాగరాజు ఎస్ఏఓ,లోకేశ్వరయ్య ఏవో శ్రీనివాస్, ఏ డి ఈ లురమేషబాబు,గోవిందు,నవీన్ కుమార్ ఏ ఏ ఓజిఎస్,రాజులుముఖ్య అతిథులుగాపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి,మాట్లాడుతూఉద్యోగులంతాకష్టపడి పనిచేసే సంస్థకు మంచిపేరుతీసుకురావాలనిఅదేవిధంగాకన్స్యూమర్స్,కునాణ్యమైనసేవలుఅందించాలనిఉద్యోగ ులకుపిలుపునివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలోయూనియన్ నాయకులుఅశోక్ యుగంధర్ రెడ్డి దేవేంద్ర ఉదయ్ పరమేష్ నాగేష్ మురళి శివకుమార్ తదితరులుపాల్గొన్నారు



## చేర్యాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక చేర్యాల: చేర్యాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనుల సమీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మున్సిపాలిటీలోనీ పలు వార్డులలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో వార్డులలో నెలకొన్న అనేక అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన అనంతరం అధికారులకు ఎంపి, ఎమ్మెల్యే పలు సూచనలు చేస్తూ ప్రజల అభీష్ట మేరకే వార్డులలో పనులు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలైన నిధులను సక్రమంగా ప్రజల యొక్క అవసరాల కోసం వినియోగించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల యొక్క అవసరాల దృష్ట్యా మున్సిపాలిటీలో తక్షణమే చేయవలసిన పనులను తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజల అవసరాల దృశ్య మున్సిపాలిటీ కేటాయించిన నిధులతో తక్షణమే పనులను మొదలుపెట్టాలని సూచించినట్టు తెలిపారు. సమావేశం అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేర్యాల పెద్ద చెరువు కట్టపై నిర్మించనున్న ఫుట్ పాత్, వాకింగ్ ట్రాక్ పనుల సమీక్ష నిర్వహించి అతి తొందరలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పీజేఆర్ కు అనిల్ కుమార్ యాదవ్ ఘన నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 12 (ప్రజాగొంతుక) : పీజేఆర్ పేరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక పరిచయం అవసరం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. పీజేఆర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు వేల ఎకరాల భూములను అందించిన మహానాయకుడిగా, మహానగరానికి తాగునీరు అందించి నగరానికి భగీరథుడిగా, కార్మిక వర్గానికి ఎనలేని సేవలు అందించిన కార్మిక దేవుడిగా పీజేఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామెల్ కార్తీక్, కాంగ్రెస్ నాయకులు గఫూర్, ఆజాం, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు శ్రీకాంత్, మహేందర్, లవ కుమార్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాస్వామివివేకానంద 164వ జయంతి

ప్రజా గొంతుక,చౌడాపూర్: మండల పరిధిలోని మరికల్ గ్రామం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు.ఆయన బోధనలతో జాతీయ సమైక్యత,మత సామరస్యాన్ని పెంపొందించారని తెలిపారు.యువతలోని మేధాశక్తిని వెలికి తీయడానికి,సమాజ హితం కోసం ముందుకు నడిపించడానికి వివేకానందుని జీవితాన్ని చదవాలన్నారు.మహనీయుల ఆదర్శాలను నిజ జీవితంలో పాటించినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

20

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం13 జనవరి2026



## ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 12 (ప్రజాగొంతుక) : ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ అవీస్ అహ్మద్ గార్లతో కలిసి ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందించాలని సూచించారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇంటింటికి తిరుగుతూ కోవిడ్ బాధితులకు కిట్లు అందించడం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని సేకరించడం వంటి సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఆశా వర్కర్ల సేవలు నిజంగా వెలకట్టలేనివని పేర్కొంటూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, పద్మారావు, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, బస్వరాజ్, ముసలయ్య, మహేందర్ సింగ్, మహేష్ చారీ, ముంతాజ్ బేగం, పిహెచ్సీ నర్స్ శ్యామల, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణ కోసం పోలీసు విన్యూత కార్యక్రమం



ఎస్ఐ మోహన్ బాబుప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ పట్టణం మరియు మండల గ్రామాలలో హుజూర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో అటోకు మైక్ అమర్చి పండుగల సందర్భంగా దొంగతనాల నివారణ, రోడ్డు ప్రమాదాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. హుజూర్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ మోహన్ బాబు తెలిపినారు. సంక్రాంతి పండుగా సందర్భంగా ఇండ్లకు తాళం పెట్టి ఎక్కువరోజులు సొంత ఊర్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆటో పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. పండుగకు ఊరు వెళ్లేవారు విలువైన బంగారం, వెండి, నగదు లాంటి వాటిని ఇంట్లో ఉంచకూడదని బ్యాంకు లాఖరులో దాచుకోవడం మంచిది అని చెప్పారు. ఊరు వెళ్లే ముందు పక్క ఇంటి వారికి సమాచారం ఇవ్వాలని అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని సూచించారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి, పతంగులు ఎగరవేసేవారు చైనీస్ మాంజాను వాడకూడదని తెలియజేశారు, చైనా మాంజా విక్రయించిన, వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, అతివేగంగా వాహనాలు నడపవద్దు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని సూచించారు. పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ప్రజలకు తెలిపారు , ప్రజల రక్షణే పోలీసు ధ్యేయమని ప్రజలకు తెలిపారు.



## ఘనంగాస్వామివివేకానంద 164వజయంతి

ప్రజా గొంతుక,చౌడాపూర్: మండల పరిధిలోని మరికల్ గ్రామం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు.ఆయన బోధనలతో జాతీయ సమైక్యత,మత సామరస్యాన్ని పెంపొందించారని తెలిపారు.యువతలోని మేధాశక్తిని వెలికి తీయడానికి,సమాజ హితం కోసం ముందుకు నడిపించడానికి వివేకానందుని జీవితాన్ని చదవాలన్నారు.మహనీయుల ఆదర్శాలను నిజ జీవితంలో పాటించినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## గుంజలపాడు మరియు చౌడపూర్ రోడ్డు ను పరిశీలించిన ఏఈ

ప్రజాగొంతుక,చౌడాపూర్:గుంజలాపడ్ మరియు చౌడపూర్ బిటి రోడ్డు ను మంజూరు చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్.ఈ బీటీ రోడ్డుకు సుమారు రెండు కోట్ల 53 లక్షలు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్బంగా సోమవారం గుంజలపాడు మరియు చౌడపూర్ రోడ్డు ను పరిశీలించిన ఏఈ కృష్ణ.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్,చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్,బ్యాగరి రాజు,పరిగి భరత్ కుమార్,పరిగి నర్సింలు, చౌడాపూర్ గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం..



ప్రజా గొంతుక బచ్చన్నపేటవిఎస్ఆర్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం అని విఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గోదుగు రేణుక కమలకర్ అన్నారు.సోమవారం విఎస్ఆర్ నగర్ గ్రామపంచాయతిలో పంచాయతీ కార్యదర్శి రూబినసూల్తాన ఆద్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ప్రజలతొ పలు సమస్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా విఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గొడుగు కమలకర్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తిసుకొని వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలిని కొరారు.అందరి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉత్కం వెంకట్రాం సంతోష,వార్డు సభ్యులు బోడ్డు యాదయ్య, చావన్ జెహింద్,చింతల శ్రీనివాస్,పుట్ట మహేష్,అంగన్వాడి టిచర్ హాజీర, గ్రామస్థులు గోదుగు కనకరావు పండుగ సుదకర్,వంగ సురేందర్ రెడ్డి,వెంకట్డాం చంద్రమౌళి,సనాది రామచంద్రం,బండి సంజీవరెడ్డి,గోదుగు నవీన్,చావన్ పరమేష్ ,కాలియా బుచ్చాలు,రిపోష్ తదితరులు పాల్గొన్నారు

## పశువులను కాపాడుకోవడం మన బాధ్యత..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పశు వులను కాపాడుకోవడం మన బాధ్యత అని డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించడం జరిగినది. గ్రామ సర్పంచ్ కె స్వర్ణలత శివకుమార్ గౌడ్ ప్రారంభించడం జరిగినది. శిబిరమునకు 68 పశువులు రాగా వాటికి డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నాగప్రసాద్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి రైతులు పశువులకు విధిగా ఉండేరాల మిక్చర్ మరియు క్యాల్షియంతో పాటు పచ్చగడ్డి సరిపోను అందించే విధంగా చూసుకోవాలని మరియు వాటి పశువులకు సీజనల్ వారిగా టీకాలు వేయించుకోవాలని అదేవిధంగా గ్రామాలలో గోపాలమిత్తుల సేవలను వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరమునకు స్థానిక పాల విజయ పాలకేంద్ర అధ్యక్షులు గుత్తి సంపత్, ఎల్ ఎస్ ఏ శ్రీధర్, గోపాల మిత్రులు కే ఉపేందర్, వై ఆంజనేయులు ,ఈ రాజు పాడి రైతులు పాల్గొని ఈ శిబిరమును విజయవంతం చేయడం జరిగినది.

## యువత క్రీడల్లో రాణించాలి

### మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండల కేంద్రంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలను మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్వేత వెంకన్న మాట్లాడుతూ క్రీడలతో యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని తెలిపారు. నేడు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను క్రీడలతో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచేందుకు క్రీడలే సరైన మార్గమన్నారు. యువత ముఖ్యంగా చెడు వ్యసనాలు వైపు దృష్టి మళ్లించకుండా చదువుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నల్లగొని బాలకిషన్ గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్, ఆర్గనైజర్లు సమ్మేశ్వర్ , మహేష్, అఖిల్ మాల, శివ, శ్రీకాంత్, అభి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## గీత కార్మికుడి కుటుంబానికి కుట్టుమిషన్ పంపిణి

ప్రజా గొంతుక వర్ధన్నపేటవర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 12 : కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి కుట్టు మిషన్ అందజేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముత్యం యాకాంబ్రం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కార్యదర్శి మెరుగు స్వామి ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు శ్రీనివాస్,గణేష్ వెంటనే స్పందించి కానా అసోసియేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 20వేల విలువచేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు జనగాం యాకయ్య, మండల కార్యదర్శి సట్ల సూరయ్య తదితరులు ఉన్నారు.